విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

నేడు యధావిధిగా స్పందన కార్యక్రమాలు

విశాలాంధ్ర-అమలాపురం: సోమవారం జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి లలో స్పందన కార్యక్రమాలు యధావిధిగా జరుగు తాయని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాల యంలో స్పందన హాలులో జిల్లా స్థాయిలోను, డివిజన్, మండల కార్యాలయాలలో గ్రామ, వార్డు సచివాల యాలలో అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరి స్తారని అధికారులు అందరూ ఉదయం 10గంటలు నుంచే ఫిర్యాదులను స్వీకరి స్తారని గ్రామ వార్డు సచివాలయాల్లో మాత్రం మధ్యాహ్నం మూడు గంటలు నుండి సాయంత్రం ఐదు గంటల మధ్య విజ్ఞాపనలు స్వీకరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిధిలోని సమస్యలను జిల్లా స్థాయి స్పందనకు, డివిజన్ పరిధిలో సమస్యలను డివిజన్ స్థాయి స్పందనకు, మండల పరిధిలో సమస్యలను మండల స్థాయి స్పందనకు, గ్రామ సచివాలయ స్పందనకు సమర్పించి పరిష్కార మార్గాలు కోరాలని అర్జీదారులకు ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు

విశాలాంధ్ర-గోపాలపురం: జాతీయ ప్రధాన రహదారి అయిన గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల్లో భాగంగా మండలంలోని జగన్నాధ పురం శివారులో బేకింగ్ కంపెనీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టి నిర్వహిస్తున్న సంగతి విధితమే. ఇందులో భాగంగా జగన్నాధపురం నుండి సంజీవపురం రోడ్‌లని కంపెనీ ప్రాంతానికి వెళ్లే రహదారి సుమారు రెండు కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి రోడ్డు చిత్రమైన కారణంగా ప్రజలు, రైతులు ఇటీవల రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలంటూ ధర్నా నిర్వహించిన విషయంలో భాగంగా ప్రజల ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని రోడ్డు మరమ్మతులను బేకింగ్ కంపెనీ యాజమాన్యం చేపట్టింది. కొన్ని ఇబ్బందులను ప్రజలు అర్థం చేసుకోవాలని బెకింగ్ కంపెనీ యాజమాన్యం కోరింది.

క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందచేత

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం: క్రికెట్ ఆడే రెల్లి యువకులకు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆదిరెడ్డి అప్పారావు తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున క్రికెట్ కిట్టును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆడడంవల్ల మానసిక ఉల్లాసం లభిస్తుందని క్రీడల్లో రాణిస్తే యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులు విద్య పాటు క్రీడల్లో కూడా ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. అలాగే ప్రతి ఏటా పేద విద్యార్థులకు ఫీజులు అందిస్తున్నామన్నారు. తమ ట్రస్ట్ తరుపున నిత్యం సేవా కార్యక్రమాలు ఇలానే నిర్వహిస్తామని ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాజమండ్రి పార్లమెంట్ కార్యదర్శి బంగారు నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి దుత్తరపు గంగాధర్, నేమాలి శ్రీను, అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

పేపర్ మిల్ కార్మికుల జీవితాలతో ఆటలు

కార్మికులారా మాయనాయకుల మాటలు నమ్మకండి
– ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం: పేపర్ మిల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జె ఏ సి ఆధ్వర్యంలో 61 రోజులుగా కార్మికుల దీక్ష చేస్తున్న యాజమాన్యం వైసీపీ ప్రభుత్వం కార్మికుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు తాటిపాక మధు విమర్శించారు. ఆదివారము స్థానిక సిపిఐ కార్యాలయములో యూనియన్ నాయకుల ముఖ్యులతో సమావేశం జరిగింది. ముందుగా మధు మాట్లాడుతూ పేపర్ మిల్ యాజమాన్యం చెప్పు చేతుల్లో లేబర్ అధికారులు వున్నారని యాజమాన్యానికి అమ్ముడు అయ్యారని విమర్శించారు. ఎన్నికలు జరిపించకుండా గుర్తింపు సంఘము నాయకులూ అట్లాడుతున్నారని అన్నారు కనీసము యజమాన్యము క్యాంటీన్ రేట్లు కూడా తగ్గిచడం లేదని అన్నారు. యాజమాన్యం నిరంకుశ విధానాలపై కార్మికులు ఆలోసిస్తున్నారని, మౌనం ఎక్కువ కాలం ఉండదని, కార్మికుల్లో తిరుగు బాటు వస్తుందని అప్పుడు యాజమాన్యం వైసీపీ నేతలు తోక ముడుస్తారని మధు అన్నారు. ఈ సమావేశములో ఏఐటీయూసీ నగర నాయకులు వి కొండలరావు , కె రామకృష్ణ , ఎం స్ రాజు, యూనియన్ నాయకులూ జి ఏ రామారావు, బద్రరావు గారు పాల్గున్నారు

లక్ష్యాలు సాధించడమే అసలైన విజయం

విశాలాంధ్ర-రాజానగరం: ప్రతిఒక్కరు వ్యక్తిగతంగా నిర్ణయించుకున్న సొంత గమ్యాలు చేరుకోవడం,సొంత లక్ష్యాలనుసాధించడమే అసలైన విజయమని అంతర్జాతీయ బాడ్మింటన్ క్రీడాకారులు, పద్మభూషణ్ పుల్లెల గోపీచంద్ అన్నారు.మండలంలోని జిఎస్ఎల్ వైద్య కళాశాల నందు ఆదివారం జరిగిన 15వ(2017) బ్యాచ్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన గోపీచంద్ మాట్లాడుతూ సొంత లక్ష్యలు పై దృష్టిపెట్టి సాఫల్యం చెందడమే అసలైన విజయమని, ఇతరులతో పోల్చిచూసుకోవడంలో ఎప్పటికీ సంతృప్తి వుండదన్నారు. వైద్య విద్య పూర్తి చేసిన విద్యార్థులు దేశానికి మంచి సేవలు అందిచాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథిగా వచ్చిన నియోజకవర్గ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ వైద్యుడుగా పట్టా అందుకోలేక పోయిన డాక్టర్లకు డిగ్రీ ప్రదానం చేసే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. మరో అతిథిగా హాజరైన సినీనటుడు వి.నాగినీడు మాట్లాడుతూ ప్రేరణ వ్యక్తులనుంచి కాక పరిశీలన నుంచి, స్వీయ అవగాహ న పొందాలని చెప్పారు. తొలుత బ్యాచ్లో పాసైన అందరికీ అతిథులతో పాటు జిఎస్ఎల్ సంస్థల చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు బెంగుళూరు నుంచి వచ్చిన కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ ధన్యప్రకాశ్ ఏపీ మెడికల్ కౌన్సిల్ ప్రతినిధి డాక్టర్ వరప్రసాద్‌లు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

బీసీనాయకుడు సంసానికి సన్మానం

విశాలాంధ్ర-కాట్రేనికోన: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ సీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులుగా నియమితులైన కాట్రేనికోన మండల బీసీనాయకులు సంసాని నాగేశ్వర రావును ఆదివారం ఆయన నివాస గృహం వద్ద శెట్టిబలిజలు ఘనంగా సన్మానించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు సానబోయిన నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో నాగేశ్వ రావుకు శాలువులు కప్పి పూలమాలలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. రాజ్యసభ సభ్యులుగా పిల్లి సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర మంత్రిగా చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఎమ్మెల్సీలుగా కుడిపూడి సూర్యనారాయణరావు, కవురుశ్రీనివాసులను, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులుగా సంసాని నాగేశ్వరరావులను నియమించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శెట్టి బలిజ కులస్తులకు ఎన్నడూ లేని విధంగా సముచిత స్థానం కల్పించారని సమావేశం ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపింది. శెట్టిబలిజ నాయకులు, సర్పంచులు గుత్తుల వీర వెంకట సత్యనారాయణ, చొల్లంగి వెంకటేశ్వరరావు, దొమ్మేటి పల్లవి వెంకటరావు, శీలం సూర్యనారాయణ, పితాని వెంకటరావు, చిట్టూరి వీర వెంకట సత్యనారాయణ, కొప్పిశెట్టి వెంకటరమణ, వనచర్ల వెంకటేశ్వరరావు, కముజు మల్లేశ్వరరావు, ఇల్ల కృష్ణ, గుత్తుల సూరిబాబు, మోటార్ సైకిల్ ర్యాలీగా అమలాపురం వెళ్లి ఎమ్మెల్సీకి ఎన్నికైన కుడిపూడి సూర్యనారాయణ రావుకు అభినందనలు తెలిపారు. అలాగే ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్‌ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేను సన్మానించారు.

అల్బెండజోల్ మాత్రల పంపిణీకి ఏర్పాట్లు

విశాలాంధ్ర-కపిలేశ్వరపురం: మండలం అంగర పంచాయితీ కార్యాలయం ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వారి ఉత్తర్వుల మేరకు, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వార్ల ఆదేశాను సారం ఈ నెల 14వ తేదీన జరగబోవు జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమం సందర్భంగా అంగర పిహెచ్‌సి వైద్యాధికారి డా పిఎన్ఎస్‌డి రత్నకుమారి మరియు ఎంపిడిఓ ఎం రామకృష్ణారెడ్డి వార్ల సంయుక్త ఆధ్వర్యంలో పిహెచ్‌సి పరిధిలో గల అంగన్వాడీ సెంటర్లు, ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, కళాశాల సిబ్బందికి ఆల్బెండజోల్ - 400ఎంజి (నులిపురుగు నివారణ మాత్రలు) అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డా పిఎన్ఎస్ డి రత్నకుమారి మాట్లాడుతూ ఈ మాత్రలు 2-19 సం.ల వయస్సు గల పిల్లలందరికీ ఆయా అంగన్వాడీ సెంటర్లు, పాఠశాలలు, కళాశాలలో ఒక ఆల్బెండజోల్ మాత్రను మింగించాలని, ఈ మాత్రను పరగడుపున వేయరాదని, చేతులను పరిశుభ్రపరచుకునే విధానం పై అవగాహన కలిగించాలన్నారు. ఈ ఏర్పాట్లలో హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, హెల్త్ సూపర్వైజర్లు పి సురేష్, టి మేరీమణి, అంగర పంచాయతీ కార్యదర్శి కామేశ్వరరావు పాల్గొన్నారు.

కవితా సమ్మేళనంలో కవులకు సత్కారం

విశాలాంధ్ర-కాట్రేనికోన: డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో సర్ సివి రామన్ స్కూల్ వేదికగా శ్రీశ్రీ కళావేదిక, కోనసీమ రచయితల సంఘం సంయుక్తంగా జాతీయ శతాధిక ఉగాది కవితా సమ్మేళనం ఆదివారం జరిగింది. ఉపాధ్యాయులు చింతా రాంబాబు, కళి పెద్దిరాజులు కవితా సమ్మేళనంలో పాల్గొని కవితాగానం చేశారు. వీరిని జ్ఞాపిక, ప్రశంస పత్రం, శాలువాలతో శ్రీశ్రీ కళా వేదిక చైర్మన్ డా కత్తిమండ ప్రతాప్, జిల్లా కన్వీనర్ బివివి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు నల్లా నరసింహమూర్తి, రవణం, వేణు గోపాలరావు, అరిగెల నానిరాజు, బాల సత్యనారాయణ, చిట్టీలలిత, కొల్లి రమావతిలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి కవులు పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-అంబాజీపేట: మండలంలోని ఇరుసుమండ గ్రామం సూర్యనగర్ కాలనీకి చెందిన కత్తుల సాయమ్మ అనారోగ్యం పాలై ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుంది. ఆదివారం ఇరుసుమండ గ్రామానికి చెందిన త్రియేక దేవుని పరిశుద్ధ మందిరం తరపున స్థానిక దైవజనులు పాస్టర్ యు ప్రశాంత్ కుమార్ 5000 రూపాయలను ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు వి బాలరాజు, జి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గండి పోశమ్మ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కొవ్వూరు: మండలం కుమారదేవం గ్రామంలో ఉన్న గండి పోశమ్మ అమ్మవారిని హోం, విపత్తు నిర్వహణ శాఖ మాత్యులు డా.తానేటి వనిత ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు హోంమంత్రి వనతకు ఘన స్వాగతం పలికారు. వేద మంత్రాలతో పురోహితులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో హోంమంత్రి వనిత పాల్గొనడం జరిగింది. గ్రామ ప్రజల కష్టాలను, భయాలు తొలగి, ప్రతి ఒక్కరూ సంతోషంగా జీవించాలని ప్రార్తించినట్లు హోంమంత్రి తానేటి వనిత పేర్కొన్నారు.

రైతు ప్రభుత్వం పేరు కే రైతులకు లేదు భరోసా

విశాలాంధ్ర-కాకినాడ: తాళ్ళరేవు మండలం పి మల్లవరం పంచాయతీ పరిధిలోని మూలపొలం, గ్రాంటు, రాజులు కోలనీ, నగిరియ్య కాపు పుంత, ప్రాంతంలో వరి పంటకు సాగునీరు అందక రైతులు చేస్తున్న ఆందోళనలను తెలుసుకున్న ముమ్మిడివరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ఆదివారం ఉదయం పంట పోలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వాస్తవ పరిస్థితిని కూడా తెలుసుకోవాలి అన్నారు. ఈ ప్రాంత రైతులు గత నెల రోజులుగా అనేక విధాలుగా సాగునీరు కోసం ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని, పంటలు పొట్ట దశలో ఉండగా సాగునీరు అందించవలసిన పరిస్థితిలో వంతులు వారీ విధానం అమలు చేసిన నీరు రాని పరిస్థితి ఏర్పడింది. రైతులు ఎకరాకు సుమారుగా 25 వేల రూపాయలు నుంచి 30 వేల రూపాయలు వరకూ పెట్టుబడులు పెట్టేసారు. రేపటి సాయంత్రం వరకు సమయం కోరిన అధికారులు, లేనిపక్షంలో మంగళవారం ఉదయం చలో కాకినాడ కలెక్టరేట్ పిలుపు ఇచ్చారు. ఆయన వెంట ధూళిపూడి వెంకటరమణ, మోపూరి వెంకటేశ్వరరావు, మందాల గంగ సూర్యనారాయణ, టేకుమూడి లక్ష్మణరావు, రామరాజు, వర్మ, సింహాచలం, రాయుడు శ్రీను, బాదం సత్యన్నారాయణ, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ఆధునిక శస్త్రచికిత్స విధానాలపై అవగాహన

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం: గ్రామీణ ప్రాంత ప్రజలతో మమేకమై పనిచేసే బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ ఆధునిక శస్త్ర చికిత్స విధానాలపై అవగాహన కల్పించు కోవాలని ట్రీట్‌మెంట్ రేంజ్ హాస్పిటల్ వ్యవస్థాపకుడు, ఎండీ, భారత తొలి స్టెప్లర్ సర్కమ్ సిషిస్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ శ్రీధర్‌రెడ్డి కారెడ్డి అన్నారు. శ్రీకన్య గ్రాండ్ సమావే శపు హాలులో ఆదివారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేసిక్ మెడికల్ ప్రాక్టీసనర్స్ అసోసియేషన్ సీతానగరం మండలం శాఖ సర్వసభ్య సమా వేశం సందర్భంగా శ్రీధర్ రెడ్డి కారెడ్డి, సెక్సాలజీ నిపుణులు డాక్టర్ సునీల్ రెడ్డి, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఉదయకుమార్ రెడ్డి పాలవా యిలు అత్యాధునిక శస్త్ర చికిత్సలు, వైద్య విధానాలపై బీఎంపీలకు అవగాహన కల్పించారు. డాక్టర్ శ్రీధర్ రెడ్డి కెఎస్ఆర్ స్టాప్లర్ పరికరం ద్వారా సర్కమ్ సిషన్(సున్తీ) విధానం గురించి వివరించారు. బీఎంపీలు గ్రామీణ ప్రాంతంలోని రోగులకు, పెద్దపెద్ద హాస్పటల్స్‌కు అనుసం ధానంగా వ్యవహరిస్తారని, వీరు సరైన అవగాహన కలిగి ఉంటే రోగుల సమస్యలు పరిష్కారానికి సరైన వైద్యులు, ఆసుపత్రులను సూచించడానికి అవకాశం కలుగుతుందన్నారు. బీఎంపీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కొమ్మ శ్రీనివాస్, ఆకాశం గౌరీష్‌బాబు, సీతానగరం శాఖ కార్యదర్శి సుందరపల్లి సుధాకర్, కోశాధికారి పెదపాటి శివ, రాజమండ్రి సిటీ, రూరల్, కడియం, సీతానగరం, కడియం మండలాకు చెందిన బీఎంపీలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని సీతా నగరంలో వైసీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. పార్టీ జెండా ఎగుం వేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. జిల్లా సేవా దళ్ అధ్యక్షుడు డాక్టర్ బాబు ఆధ్వర్యంలో మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, వంగాలపూడి సర్పంచ్ కుంచా అన్నపూర్ణ భాస్కర్‌రావు, వైస్ ఎంపీపీ సత్యం మధన్ బాబు, ఉప సర్పంచ్ ద్వారంపూడి రామకృష్ణా, శ్రీను, వీరబాబు మొదలగు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనపర్తి: వైసీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక కెనాల్ రోడ్డులో గల దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే సత్తి గజ పూలమాలవేసి, పార్టీ జెండా ఆవిష్కరించారు. రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్, పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), పార్టీ టౌన్ అధ్యక్షులు నల్లమిల్లి మురళీ, వ్యవసాయ సలహా మండల చైర్మన్ పడాల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, జిల్లా చేనేత విభాగం రీజనల్ కోఆర్డినేటర్ పెనుగొండ శ్రీనివాస్, సర్పంచ్ వారా కుమారి ఇంకా పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం: వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో గల ఎంపీ కార్యాలయంలో వైసీపీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిం చారు. నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీ భరత్ ముఖ్య అతిథిగా విచ్చేసి వైసీపీ శ్రేణుల సమక్షంలో భారీ కేక్ కట్ చేశారు. రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, పార్టీ నేతలు రావిపాటి రామచంద్రరావు, పాలిక శ్రీను, మింది నాగేశ్వరరావు, పిల్లి నిర్మల, ఎస్వీ శ్రీనివాస్, నక్కా నగేష్, పాల్గొన్నారు.

గొల్లప్రోలు: చేబ్రోలులో వైసీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. గొల్లప్రోలు జడ్పిటిసి వులవకాయల నాగ లోవరాజు, గ్రామ సర్పంచ్ దొండపాటి లోవతల్లి, ఉప సర్పంచ్ ఓరుగంటి సూర్యకుమారి చక్రధరుడు, పార్టీ గ్రామ అధ్యక్షులు పుప్పాల బాబులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం అందరికీ స్వీట్స్ పంచిపెట్టారు. ఎంపీటీసీలు తుమ్మలపల్లి ఈశ్వరరావు, పడాల ప్రభాకర్, పార్టీ నాయకులు యలమంచిలి గంగారావు, ఓదూరి వెంకటరమణ, నూజివీడు సూర్య, కురందాసు మాణిక్యం, కండవల్లి జ్యోతి, వార్డ్ మెంబర్స్, సచివాలయ కన్వీనర్స్ గృహ సారధులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం: స్థానిక కంబలచెరువు హైటెక్ బస్టాండ్ దగ్గర ఆటో యూనియన్ ఆధ్వర్యం లో వైసీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. రుడా చైర్పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి, గుదే రఘు నరేష్, 46వ వార్డ్ ఇంచార్జ్ సునీల్ కుమార్, బిసి యువసేన వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శరత్ కుమార్, విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కార్తీక్ సింగంపల్లి, వైఎస్ఆర్సిపి యువ నాయకులు కంబలపేట పెద్ద,హైటెక్ బస్టాండ్ యూనియన్ ప్రెసిడెంట్ నర్సి పాల్గొన్నారు.

మండపేట: వైసీపీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండపేటలో కూడా ఆ పార్టీ శ్రేణులు వ్యవ స్థాపక దినోత్సవాన్ని ఆదివా రం ఘనంగా జరుపుకున్నారు. వైసీపీ టౌన్ కన్వీనర్ ముమ్మిడి వరపు బాపిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, వైఎస్సార్సీపి జగ్గంపేట ఎన్నికల పరిశీలకుడు వేగుళ్ళ పట్టాభిరామయ్య చౌదరి, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణలు పాల్గొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వర రావు, కౌన్సిలర్లు నీలం దుర్గమ్మ, శెట్టి కళ్యాణి, మొండి భవాని మురళి, జొన్నపల్లి విజయలక్ష్మి సత్తిబాబు, కొవ్వాడ బేబీ అప్పన్న బాబు, ఎర్నేని ప్రభావతి, జెడ్పిటిసి సభ్యురాలు కురుపూడి భవాని, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు మీగడ శ్రీనివాస్, షేక్ అలీ ఖాన్ బాబా, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అమలాపురం: అల్లవరం మండలం గుడ్డివానిచింత సెంటర్‌లో వైసీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. అమలాపురం ఎంపీ చింతా అనురాధ, యువ నేత పినిపే శ్రీకాంత్, ఎమ్మెల్సీ అభ్యర్థి బొమ్మి ఇజ్రాయిల్, దృశ్య కలల అకాడమీ చైర్మన్ కుడుపూడి సత్యశైలజ, నియోజకవర్గ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీను, జెడ్పీటీసీ కొనుకు గౌతమి, వైస్ ఎంపీపీ వడ్డీ గంగ, మండల పార్టీ అధ్యక్షులు కొనుకు బాపూజీ. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఇతర ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

గోపాలపురం: వైసీపీ ఆవిర్భావ దినోత్సవం ఎంపీ పీ ఉండవల్లి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ బాలిన వెంకటేశ్వ రమ్మ, జడ్పిటిసి కే లలిత, వైకాపా మండల పార్టీ అధ్య క్షుడు పోతిరెడ్డి నాగరాజు ఎస్.కె ఖాదర్ వలీ, గోపాలపురం చెరుకుమిల్లి సొసైటీ అధ్యక్షులు కోసం రామ్మోహన్ రెడ్డి, దుగ్గిరాల రమేష్ బాబు, ఆసుపత్రి అభివృద్ధి డైరెక్టర్ ముల్లంగి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల చైర్మన్ వెలగా శ్రీరామ్మూర్తి, స్పోర్ట్స్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి, సర్పంచ్ పైడి శిరీష, వంగా మురళి, ముచ్చకర్ల రవి, సర్పంచులు మల్లిపూడి అచ్చిబాబు ఇళ్ల శ్రీరామ్మూర్తి, ఆసుపత్రి సూపర్నెంట్ శోభారాణి, ఎంపీటీసీ రామ సంగీత, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవరపల్లి: వైసీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద గోపాలపురం నియోజకవర్గ ఎమ్మె ల్యే తలారి వెంకట్రావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఏఎంసీ చైర్మన్ జి జనార్దన్ రావు మాజీ చైర్మన్ ఎన్ రాజేంద్ర బాబు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచిపూడి సతీష్ జెడ్పిటిసి పి స్వర్ణలత ఎంపీపీ కేవీకే దుర్గారావు వైస్ ఎంపీపీ ఎస్ సుబ్బారావు మండల కో ఆప్షన్ నెంబర్ అస్మత్ ఉన్నిసా మండల బిసి సెల్ మహిళా అధ్యక్షురాలు కే హైమావతి గోపాలపురం నియోజవర్గ మహిళా కన్వీనర గారపాటి రామప్రభ సర్పంచ్ కె వీర కుమారి పాల్గొన్నారు.

పెదపూడి: వైసీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఎంపీపీ కేతా తులసి, జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు సమ్మంగి దుర్గాప్రసాద్, పెదపూడి సొసైటీ చైర్మన్ మార్ని కామరాజు చౌదరి. పార్టీ బీసీ సెల్ మండల కన్వీనర్ పప్పు సింహాచలం, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కాకర సాయిబాబు, కోరా బాబి తదితరులు పాల్గొన్నారు.

రాజానగరం: వైసీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే రాజా, ఎంపీపీ మందారపు వీర్రాజు,పార్టీ మండల కన్వీనర్ దూలం పెద్ద, జడ్పిటిసి సభ్యులు వాసశెట్టి పెద్ద వెంకన్న,నాయకులు గంగిశెట్టి సోమేశ్వరరావు, అడబాల చినబాబు,కోలపాటి వెంకన్న,కొల్లి వీర్రాజు,వేమగిరి కృష్ణసంగీత ప్రసాద్, కాము, నాళం రోశయ్య, ఆకుల శ్రీను పాల్గొన్నారు.

కొవ్వూరు: వైసీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. కొవ్వూరు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, స్థానిక ప్రజలు, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజమండ్రిలో కొత్తగా మరో మూడు ప్లాట్ ఫారాలు

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం: రాజమండ్రి నగరం ప్రధాన రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు దక్షిణ రైల్వే శాఖ సన్నాహాలు చేస్తోందని వైసీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం నాలుగు, అయిదు ప్లాట్‌ఫారమ్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రానున్న మరో రెండు వారాల్లో ఆరవ ప్లాట్‌ఫారమ్ కూడా రాబోతోందన్నారు. తూర్పు రైల్వే స్టేషను వైపు ఈ ఆరవ ప్లాట్‌ఫారమ్ రాబోతోందని మీడియాకు తెలిపారు. గౌతమీ, గోదావరి ఈ ప్లాట్‌ఫారమ్ పైకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రాజమండ్రి రైల్వే స్టేషన్లో మరిన్ని చర్యలు చేపడతామని ఎంపీ భరత్ తెలిపారు.

ఘనంగా ధ్వజస్తంభం ప్రతిష్ఠ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-గోకవరం: గోకవరంలో శ్రీపర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వంస్వామి వారి ఆలయం (శివాలయం) మండపం, ధ్వజస్థంభ పునఃప్రతిష్ఠ పనులు చురుగ్గా ప్రారంభమయ్యాయి. ఆదివారం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు మాట్లాడుతూ ఆలయ మండపం పునర్నిర్మాణంతో పాటు ధ్వజ స్థంభం పునఃప్రతిష్ఠ చేపట్టడం జరిగిందన్నారు. వీటి నిర్మాణానికి సహకరించే దాతలు ఆలయంలో సంప్రదించాలన్నారు.

రహదారులు అధ్వానం

విశాలాంధ్ర-ఆత్రేయపురం: రాష్ట్రంలో రహదారులు అధ్వానంగా ఉన్నాయని ఈ ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులుకు సొంత పనులపై ఉన్న శ్రద్ధ సమస్యలపై ఉండటంలేదని కనీసం ప్రధాన రహదారులైన మరమ్మతులకు నోచుకోవడం లేదని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నిరశన వ్యక్తం చేశారు. బొబ్బర్లంక-ధవళేశ్వరం బ్యారేజిపై రోడ్డు ఆధునీకరణకై తమ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి నిరసన తెలిపారు. దేశానికి తలమానికమైన సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజిపై రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యిందని, రోడ్డు నిర్మించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన వాపోయారు. బ్యారేజ్ పై ప్రయాణించే వాహనదారులు డ్రైవర్లు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారన్నారు.